మహిళల చదువుతో సమాజ అభివృద్ధి

• ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూ బ్‌నగర్, డిసెంబర్ 4 : మహి ళలు చదువుకుంటే సమాజం అభివృద్ధి చెందుతుందని మహబూ బ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేం ద్రంలోని ఆల్ మదీనా బీఎడ్ కళాశా ల ప్రెషర్స్ డే వేడుకలకు ఆయన ము ఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆనంత రం విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు అం ద జేశారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ ల క్ష్మణ్ యాదవ్, మదీనా ఎడ్యుకేషనల్ సొ సైటీ అధ్యక్షుడు సయ్యద్ సజ్జర్ అహ్మద్, మైనార్టీ కార్పొ రేషన్ మాజీ చైర్మన్, మదీన ఎడ్యు కేషనల్ సొసైటీ జనరల్ సెక్రటరీ ఇం తియాజ్ ఇసాక్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

సీఎంఆర్ఎఫ్ చెక్కులను 100 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి బుధవారం క్యాంప్ కార్యాలయంలో అంద జేశారు. సీఎంఆర్ఎఫ్ అభాగ్యులకు అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ, గ్రంథాలయ చైర్మన్ నర్సింహా రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలను సాధించాలి

• కలెక్టర్ విజ యేందిర బోయి

వివరాలు అడిగి తెలుసుకుంటున్న మహబూబ్‌నగర్ కలెక్టర్‌విజయేందిర బోయి

మిడ్జిల్, డిసెంబర్ 4 : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని కలెక్టర్ విజ యేందిర బోయి అన్నా రు. బుధవారం మండలంలోని బోయిన్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యా ర్థుల హాజరు శాతం, ఉపాధ్యా యుల పని తీరు, రికార్డు లను పరి శీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం నాణ్య మైన భోజనం అందించాలని సూచించారు. వంట గదిలో వంట సరుకులను తనిఖీ చేశారు. విద్యార్థుల నుంచి నాణ్యత విషయమై ఎటువంటి ఫిర్యాదులు రావొద్దన్నారు. అనంతరం ఎంపీడీవో కా ర్యాలయంలో కుటుంబ సర్వే డేటా ఎంట్రీని పరి శీలించి తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి..

భూత్పూర్, డిసెంబర్ 4 : మండలంలోని కొత్త కప్పెట యూపీఎస్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపా ధ్యా యుల ప్రణాళిక విధానం, విద్యార్థుల సామర్థ్యాలను పరి శీలించారు. కార్యక్రమంలో సీఆర్పీ వెంకట్‌నారా యణ, హెచ్ఎం వెంకట్‌నారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి..

ఊట్కూర్, డిసెంబర్ 4 : మధ్యాహ్నం భోజ నంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని జిల్లా విద్యా శాఖ అధికారి గోవిందరా జులు అన్నారు. బుధవారం మండలంలోని పగిడిమర్రి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ ని ర్వహించారు. విద్యార్థులతో లెక్కలు వేయించి ప్రతిభను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా సెక్టోరల్ అధికారి శ్రీనివాస్, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

నాణ్యత లేకుంటే చర్యలు..

మరికల్, డిసెంబర్ 4 : మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేకుంటే చర్యలు తీసుకుం టామని తాసీల్దార్ జ మీల్ హెచ్చరించారు. మండలంలోని చిత్తనూర్ ప్రాథ మిక పాఠశాలలో బుధవారం మధ్యాహ్న భోజనం, బి య్యాన్ని పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అం దించాలని, ఆకు కూరలతో పప్పు వడ్డించాలని సూచిం చారు. కార్యక్రమంలో ఆర్ఐ సుధాకర్‌రెడ్డి, ఉపా ధ్యా యులు పాల్గొన్నారు.

ఆరుగ్యారెంటీలు అంతా అబద్ధం

మాట్లాడుతున్న ఆచారి

జడ్చర్ల, డిసెంబర్ 4 : అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెం టీలంటూ అబద్ధాలు చెప్పి అధికారంలోకి వ చ్చాక ప్రజలను నిలువునా ముంచారని బీజేపీ రాష్ట్ర ప్ర ధాన కార్యదర్శి ఆచారి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో అబద్ధాలు, మోసాలను నిరసిస్తూ జ డ్చర్లలో బీజేపీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జడ్చర్లలోని నేతా జీ చౌ క్‌లో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆచారి మాట్లాడారు. సీఎం రేవం త్‌రెడ్డి పాల మూరు బిడ్డగా జిల్లాకు ఒరుగ బెట్టిందేమీ లేదన్నా రు. ఆరు గ్యారం టీలంటూ 66మోసాలు చేశారన్నారు.

తెలంగాణ ఉద్యమకారుడికి సంతాపం

రాములుగౌడ (ఫైల్)

మద్దూర్ (కొత్తపల్లి), డిసెంబర్ 4 : తెలంగాణ ఉద్యమకా రుడు, ఉమ్మడి జిల్లా బీఆర్ ఎస్ కార్యదర్శి రాములు గౌడ్ మృతిపై పలు వురు సంతాపం వ్యక్తం చేశారు. మద్దూర్ మండలం రెనివెట్ల గ్రామానికి చెందిన రాములుగౌడ్ మంగ శవారం రాత్రి చికిత్స పొం దుతూ మృతి చెందాడు. అంత్యక్రియల నిమిత్తం బుధ వారం గ్రామానికి తీసుకురాగా.. ఉద్యమకారులు, బీఆ ర్ఎస్ నాయకులు భౌతికకాయంపై పూలమాల వేసి నివా ళులర్పించారు. ఉద్యమంలో ఆయన పోరాడిన తీరును గుర్తుచేసుకొని కన్నీటి పర్యంతమ య్యారు.

ట్రాక్టర్‌ను ఢీ కొట్టిన గుర్తు తెలియని వాహనం

• రోడ్డు పాలైన 80 బస్తాల బియ్యం

మూసాపేట(అడ్డాకుల), డిసెంబర్ 4 : బియ్యం లోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌ను గుర్తు తెలియని వాహనం ఢీకొ ట్టిన ఘటన బుధవారం తెల్లవారు జామున చోటు చేసుకున్నది. స్థానికులు కథనం ప్రకారం.. వనపర్తి జి ల్లా పెద్దమందడి మండలం గట్ల ఖానాపూర్‌కు చెందిన శ్రీనివాసులు ధాన్యాన్ని అడ్డాకుల మండల కేంద్రం లోని రాఘవేంద్ర రైస్ మిల్లుకు తీసు కొచ్చి నూర్పిడి చే యించగా, 80 బస్తాల బియ్యం ట్రాక్టర్‌లో వేసు కొని బుధవారం తెల్లవారుజా మున బయలు దేరాడు. అడ్డా కుల జాతీయ రహదారిపై వెళ్తుండగా హైదరా బాద్ నుం చి కర్నూల్ వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం వెన కవైపు నుంచి ట్రాక్టర్‌ను ఢీ కొట్టడంతో ట్రాక్టర్ ధ్వంస మైంది. బియ్యం మొత్తం రోడ్డు పాలయ్యాయి. రైతు శ్రీ నివాసులుకు గాయాలు కావడంతో ఎల్‌అండ్‌టీ అంబు లెన్స్‌లో వనపర్తి ఏరియా దవా ఖానకు తరలించారు.

గొంతు కోసుకొని వివాహిత ఆత్మహత్య

మహ్మదా బాద్, డిసెంబర్ 4 : గొంతు కోసుకొని వి వాహిత ఆత్మ హత్యకు పాల్పడిన ఘటన మండల కేం ద్రంలో చోటుచేసుకున్నది. ఎస్సై శేఖర్‌రెడ్డి కథనం ప్ర కారం.. మహ్మదాబాద్‌కు చెందిన పుష్పమ్మ(32) మం గళవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయం లో కత్తి పీటతో గొంతు కోసు కోవడంతో కుటుంబ దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెం దింది. మృతురాలికి భర్త రాములు, ఒక కుమారుడు ఉ న్నారు. మృతురాలి తల్లి సాయమ్మ ఫిర్యాదు మేరకు కే సు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

మహ్మదా బాద్, డిసెంబర్ 4 : అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని నం చర్లలో చోటుచేసుకున్నది. ఎస్సై శేఖర్‌రెడ్డి కథనం ప్ర కారం.. నంచర్లకు చెందిన బంటు హన్మంతు(34) అ నారోగ్యంతో బాధపడుతుండేవాడు. మంగళవారం పొ లం వద్ద స్పృహ తప్పిపడి పోవడంతో మహబు బ్‌నగర్ ప్రభుత్వ దవా ఖానకు కుటుంబ సభ్యులు తరలిం చా, అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

మరికల్, డిసెంబర్ 4 : మండలంలోని ఎలిగండ్ల మన్నె వాగు నుంచి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను బుధవారం టాస్క్‌ఫో ర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఏఎస్సై ఎల్లయ్య మాట్లా డుతూ నాలుగు ట్రాక్టర్లను పట్టు కొని మరికల్ పోలీసు లకు అప్పగించామన్నారు. ట్రాక్టర్ల యజమానులపై కేసు నమోదు చేశామన్నారు.

మరికల్ ఎస్సైగా రాము

మరికల్, డిసెంబర్ 4 : మరికల్ ఎస్సైగా రాము బు ధవారం బాధ్యతలు చేప ట్టారు. నాగర్‌కర్నూల్ వీఆర్ నుంచి మరికల్‌కు రాము బదిలీపై రాగా.. ఇక్కడ పని చేస్తున్న మురళి నారాయణపేట వీఆర్‌కు ట్రాన్స్ ఫ్ అ య్యారు. శాంతిభద్రతలను పరిరక్షిస్తానన్నారు. అనం తరం ఎస్సీ యోగేశ్‌గౌతంను కలిశారు.

పరిసరాల పరిశుభ్రతే ముఖ్యం

• మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత

జడ్చర్లలోని 25వ వార్డులో మురుగు కాల్వలను పరిశీలిస్తున్న చైర్మన్ పుష్పలత

జడ్చర్ల, డిసెంబర్ 4 : మున్సిపాలి టీలోని వార్డుల్లో ఎక్కడ కూడా చెత్తా చెదారం లేకుండా చూడాలని, డ్రైనే జీలు, కంపచెట్లను తొల గించి శుభ్రం చేయాలని మున్సి పల్ చైర్‌పర్సన్ పుష్పలత అధికారులకు సూచించారు. బుధవారం మున్సిపాలిటీలోని వివిధ వార్డుల్లో కౌన్సి లర్లతో కలిసి పర్యటించారు. వార్డుల్లో నెల కొన్న సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. పరిసరాల పరిశుభ్ర తకు అందరూ పాటుపడాలని సూచించారు. చైర్మన్ వెంట కౌన్సిలర్ లత, రామ్మో హన్, నాగిరెడ్డి, అల్తాఫ్, నర్సిం హులు తదితరులు ఉన్నారు.

పాలమూరు ఖ్యాతిని చాటి చెప్పాలి

క్రీడాకారులతో వీసీ, రిజిస్ట్రార్, పీడీ తదితరులు

• పీయూ వైస్ చాన్స్‌లర్ శ్రీనివాస్

మహబూ బ్‌నగర్ విద్యావిభాగం, డిసెంబర్ 4 : చద రంగంలో మెద డుకు పదును పెట్టి పాలమూరు ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలని పాలమూరు యూనివ ర్సిటీ వైస్ చాన్స్‌లర్ శ్రీనివాస్ క్రీడాకారులకు సూచిం చారు. బుధవారం పీయూ పరిపాలన భవనంలో చెస్ లో సౌత్‌జోన్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను అభి నందించారు. అనంతరం పీయూ రిజిస్ట్రార్ చెన్నయ్య మాట్లాడుతూ ఏకాగ్రత, నిగ్రహంతో పోరపాటు, తత్త రపా టుకు తావు ఇవ్వకుండా ముందుకు సాగాలన్నారు. పీయూ ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ, ఆలిండియా పోటీల్లో భాగంగా యూనివర్సిటీ చెస్ జట్టు విశాఖ పట్ట ణంలో ఈనెల 5 నుంచి 8వ తేదీ వరకు జరిగే పోటీల్లో పాల్గొం టుందన్నారు. ఎంపికైన క్రీడాకారులు వై.పూజిత, పి.నైనిష, బి.హిమబిందు, బి.అనిత, ఎన్.అనిత, బి.జగదీశ్వరీ తదితరులకు వీసీ, రిజి స్ట్రార్ ట్రాక్ సూట్, టీమ్ యూని ఫామ్స్ అంద జేశారు. కార్యక్రమంలో ఓ ఎస్డీ టూ వీసీ మధుసూదన్‌రెడ్డి, కం ట్రోలర్ రాజ్‌కుమార్, చెస్ మేనేజర్ మౌనిక, శారద, నరేశ్, మణ్యం తదిత రులు పాల్గొన్నారు.

పీయూలో ఎగ్జిబిషన్

పాల మూరు యూనివర్సిటీ ఎంబీఏ విభాగం ఆధ్వ ర్యంలో బుధవారం జాతీయ పారిశ్రా మిక వేత్తల, ఎం బీఏ జాతీయ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. కార్యక్రమంలో 20 స్టాల్స్ ఏర్పాటు చేసి 61 మంది విద్యార్థులు ఆహార పదార్థాలు, ఆహ్లాదాన్ని పంచేలా విభిన్న రకాలైన ఆటలు, చిత్రలేఖనం పోటీలు నిర్వ హించారు. ఎగ్జిబిషన్ కమ్ సేల్స్ ద్వారా వచ్చిన ఆ దా యాన్ని సాందీపని ఆవాసంలో చదువుకుం టున్న వి ద్యార్థుల విద్యాభివృద్ధికి విరాళం అందించనున్నట్లు ఎంబీఏ విభాగా ధిపతి నాగసుధ, కన్వీనర్ ఎస్ఎస్ అర్జు న్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో పీయూ పీజీ కళా శాల ప్రిన్సిపాల్ చంద్రకిరణ్, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణయ్య, ఎంబీఏ విభాగం అధ్యాపకులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

విద్యార్థిని సన్మానిస్తున్న ఎస్పీ యోగేశ్ గౌతమ్

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ బెన్‌షాలాం

నారాయ ణపేట, డిసెంబర్ 4 : విద్యార్థులు చదు వుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎస్పీ యోగేశ్ గౌతం తెలిపారు. గుండుమాల్ జెడ్పీ హెచ్‌ఎస్‌లో 7వ తరగతి చదువుతున్న లావణ్య ఉత్తరప్ర దేశ్‌లోని వార ణా సిలో ఈ నెల 7 నుంచి 16వ తేదీ వరకు నిర్వహిం చనున్న జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక య్యారు. ఈ సందర్భంగా బుధవారం కార్యాలయంలో ఎస్పీ యోగేశ్‌గౌతంను కలవగా.. లావణ్యను శాలు వాతో సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థిని తండ్రి నగేశ్, కోచ్ సాధిక్ పాల్గొన్నారు.

పోలీస్ జాగిలాల పరిశీలన..

పత్తిబజార్‌లోని పాత పోలీస్ క్వార్టర్స్ ఖాళీ ప్రదే శంలో జాగిలాల కోసం ఏర్పాటు చేసిన గదులు, జాగి లాలను ఎస్పీ పరి శీలించారు. జాగిలాలకు సమ యా నికి ఆహారం అందించాలని, తరచుగా తనిఖీలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. నూతనంగా శిక్షణ పొందిన స్నైపర్ డాగ్ లక్కీ కోసం నూతన గదిని ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ నర్సిం హా, కానిస్టేబుళ్లు రాజేశ్వర్ రెడ్డి, రవి, నరేందర్ తదిత రులు పాల్గొన్నారు.

జిల్లాకు మంచిపేరు తీసుకురావాలి ..

నారాయణపేట టౌన్, డిసెంబర్ 4 : సీఎం కప్ పోటీల్లో క్రీడాకారులు సత్తాచాటి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అదనపు కలెక్టర్ బెన్ షాలాం తెలిపా రు. బుధవారం కలెక్ట రేట్‌లో సీఎం కప్‌నకు సంబంధిం చి సన్నా హక సమావేశం నిర్వ హించారు. గ్రామ స్థాయి లోని క్రీడాకారులు, యువతను ప్రోత్సహిం చా నికి పోటీలు నిర్వహిస్తున్నారన్నారు. ఇంటింటి సర్వేను త్వరగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఆర్డీవో రాంచందర్, జెడ్పీ సీఈవో జ్యోతి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మహబూబ్‌నగర్ అర్బన్, డిసెంబర్ 4 : ఆర్టీసీ వి శ్రాంత ఉద్యో గు సమస్యలు పరిష్కరించాలని రిటైర్డ్ ఎంప్లా యీ ఫోరం అధ్యక్షుడు రాజ సిహుడు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఫోరం కార్యాలయంలో నిర్వ హించిన సమా శేంలో ఆయన మాట్లాడారు. ఆర్టీసీ క్లినిక్ పూర్తిస్థా యిలో పనిచేసేలా చర్యలు తీసు కోవాలని, రిటైర్డ్ ఉద్యోగుల బకా యిలు చెల్లించి, కారుణ్య నియమా కాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నా యకులు జీవీ పాల్, భవంత్, నారాయణ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై ప్రదర్శన

దామరగిద్ద, డిసెంబర్ 4 : ప్రభుత్వ పథకాలపై మండలంలోని బాపన్‌పల్లి, మొగల్‌మడ్క, మద్దెలబీడు గ్రామాల్లో కళాజాత బృందం సభ్యులు ప్రదర్శన చేప ట్టారు. ఉచిత బస్సు, 200 యూనిట్ల విద్యుత్ వంటి పథ కాలపై వివరించారు.

విజయవంతమైన పశు వైద్యశిబిరం

నారాయణపేట రూరల్, డిసెంబర్ 4 : మండలం లోని ఎక్లాస్ పూల్ గ్రామంలో బుధవారం జిల్లా పశుగ ణా భివృద్ధి సంఘం సౌజన్యంతో పశువులకు ఉచిత వై ద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా పశుసం వర్ధక అధికారి ఈశ్వర్ రెడ్డి సందర్శించి రైతులకు సూ చనలిచ్చారు. కార్యక్రమంలో వైద్యులు అనురుద్‌ఆ చార్య, శ్రీనివాస్, మహదేవ్ పాల్గొన్నారు.

వైద్యులను నియమించాలి

ధన్వాడ, డిసెంబర్ 4 : మండలంలోని మందిపల్లి పల్లె దవాఖానలో వైద్యులు లేక రోగులు ఇబ్బంది పడు తున్నారని, వెంటనే డాక్టర్లను నియ మించాలని బీఆర్ ఎస్ నాయకులు సురేందర్‌రెడ్డి, వెంకటయ్య బుధవా రం ప్రకటనలో కోరారు. చర్లపల్లి, కొండాపూర్, కిష్టా పూర్ పల్లె దవాఖానలకు వైద్యులను నియమించి.. మందిపల్లి గ్రామాన్ని విస్మరించిందన్నారు.

నేటి నుంచి డీఈసెట్ కౌన్సెలింగ్

మహబూ బ్‌నగర్ విద్యావి భాగం, డిసెంబర్ 4 : డిప్లొమా ఇన్ ఎడ్యు కేషన్ కోర్సుల్లో 2024-26 విద్యా సంవత్సరంలో ప్రవేశానికి రెండోదశ కౌన్సెలింగ్ ఈ నెల 5వ తేదీ గురువారం నుంచి నిర్వ హించనున్నట్లు డైట్ కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ మేరాజుల్లాఖాన్ తెలిపారు. 5వ తేదీన ధ్రువపత్రాల పరిశీలన, 7 నుంచి 9 వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకు నే దకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. 13వ తేదీన సీట్ల కేటా యింపు, 17వ తేదీలోగా సీట్లు పొందినవారు రిపోర్టు చేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9949993714 నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

కార్పొరేట్ విద్యారంగాన్ని కట్టడి చేయాలి

మహబూ బ్‌నగర్ అర్బన్, డిసెంబర్ 4 : కార్పొరేట్ విద్యారంగా న్ని ప్రభుత్వం కట్టడి చేయాలని పాలమూరు అధ్యయన వేదిక కన్వీ నర్ రాఘవాచారి బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో స్థానిక వనరులు, అవకాశాలు స్థానికులకే దక్కాలని పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో కార్పొరేట్ అధీనంలోనే నలి గిపో తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీ చైతన్య, నారాయణ వంటి విద్యాసంస్థల్లో అక్రమాలు, దోపిడి పెద్దస్థా యిలో జరు గుతున్నా ప్ర భుత్వం స్పందించడం లేదన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలను జిల్లా లకు రాకుండా ప్రభుత్వం కట్టడి చేయాలని డిమాండ్ చేశారు.

7న ఆటోల బంద్

మహబూబ్‌నగర్ అర్బన్, డిసెంబర్ 4 : ఆటో యూనియన్ సంఘాల పిలుపు మేరకు ఈనెల 7వ తేదీన ఆటోల బంద్ నిర్వ హి స్తున్నట్లు బీఆర్‌టీయూ నాయకులు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రైల్వేస్టే షన్ చౌరస్తాలో ఆటోల బంద్‌కు సంబంధిం చిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా, పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్, నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆటోల బంద్‌కు సంఘీభావం..

ఆటోల బంద్‌కు సీఐటీయూ మద్దతు తెలుపుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల వెంకి కురుమూర్తి తెలిపారు. మహాలక్ష్మి పథకం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం తీసు కొచ్చిన ఫ్రీ బస్సు వల్ల నష్ట పోయిన ఆటో డ్రైవర్లకు నెలకు రూ.15వేలు ఇవ్వడంతోపాటు రూ.10లక్షల బీమాను వర్తింపజేయాలన్నారు.

విజయవంతమైన న్యాస్ పరీక్షలు

నారాయణపేట రూరల్, డిసెంబర్ 4 : విద్యార్థుల్లో సామర్థ్యా లను తెలుసుకు నేదుకు నిర్వహించిన న్యాస్ పరీక్షలు విజయవం తంగా ముగిసినట్లు డీఈవో గోవిందరా జులు, న్యాస్ డిస్ట్రిక్ట్ కో ఆర్డి నేటర్ రాజేంద్రకుమార్ తెలిపారు. బుధవారం పరీక్షా కేంద్రాలను ఎన్ సీఈఆర్టీ రాష్ట్ర పరి శీలకురాలు తహసీన్‌సుల్తానా, సీబీఎస్ఈ అబ్జర్వర్ సుమిల్ విక్రమ్‌సింగ్, ఏఎంవో విద్యాసాగర్ పరిశీలిం చారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ జిల్లాలోని 80 పాఠ శాలల్లో పరీక్షలు నిర్వహించామన్నారు. 31 పాఠశాలల నుంచి మూడో తరగతి విద్యార్థులు 620 మంది, 27 పాఠశాలల నుంచి ఆరో తరగతి విద్యార్థులు 666 మంది, 34 పాఠశాలల నుంచి 9వ తరగతి విద్యార్థులు 906 మంది పరీక్షలు రాశారన్నారు.

విద్యార్థులకు పరీక్షలు

మరికల్, డిసెంబర్ 4 : అభ్యాసన, సామర్థ్యాలు అంచనా వేసేం దుకుగానూ బుధవారం 3, 6, 9వ తరగ తుల విద్యార్థులకు పరీక్ష లను నిర్వ హించినట్లు ఎస్ సీఈఆర్‌టీ పరి శీకురాలు తాహసీన సుల్తాన తెలిపారు. మండలకేంద్రంలోని ప్రతిభ, బాలుర ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన పరీక్షలను పరి శీంచి మాట్లాడారు. విద్యార్థులకు కనీస సామర్థ్యాలు ఉండాలనే ఉద్దేశంతో పరీక్షలను నిర్వ హించామన్నారు. కార్యక్రమంలో జిల్లా మానిటరింగ్ అధికారి విద్యాసాగర్, ఎంఈవో మనోరంజని, కాంప్లెక్స్ హెచ్ఎం నాగర త్నమ్మ, సీఆర్‌పీ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులు కళ లను నేర్చుకోవాలి

నారాయ ణపేటరూరల్, డిసెంబర్ 4 : చిన్నారులు చదువుతో పాటు కళలనూ నేర్చుకోవాలని డీఈవో, బాల కేంద్రం కన్వీనర్ గోవిందరాజులు తెలిపారు. నూతనంగా పదవీబాధ్యతలు చేపట్టిన డీఈవోను బుధవారం బాల కేంద్రం సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల్లో సృజనాత్మకత శక్తిని వెలి కితీసేం దుకు ప్రభుత్వం బాలకేంద్రాన్ని స్థాపించిందన్నారు. కార్య క్రమంలో సూపరింటెండెంట్ మహిపాల్‌రెడ్డి, సిబ్బంది నర్సిం హులు, వసంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చందర్‌నాయక్

నియామకపత్రం అందుకుంటున్న చందర్‌నాయక్

నవా బ్‌పేట, డిసెంబర్ 4 : మండలంలోని కొల్లూరు గ్రామ పంచాయతీ మదిర సత్రోనిపల్లి తండాకు చెందిన బీఆర్ఎస్ నాయ కుడు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ విస్లావత్ చందర్‌నాయ క్‌ను ఎల్ హెచ్‌ఏఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ని యమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్‌నాయక్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. తనపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, సమస్యల పరి ష్కా రంలో ముందుంటానన్నారు.

పరక్ సర్వే విజయవంతం

మహబూ బ్‌నగర్ విద్యావిభాగం, డిసెంబర్ 4 : పరక్ (పర్ఫా మెన్స్, అసెస్‌మెంట్, రివ్యూ-అనాల్సిస్ ఆఫ్ నాలెడ్జి ఫర్ హోలిస్టిక్ డెవలప్‌మెంట్) జాతీయ సాధన సర్వే విజయవంత మైంది. బుధ వారం జిల్లాలోని 91 పాఠశాలల్లో నిర్వ హించిన ఈ పరక్ సర్వేలో 2,428 మంది విద్యార్థులు పాల్గొన్నారు. నిర్దేశిత 91 పాఠశాలల్లో 30 మంది చొప్పున నమూనాగా తీసుకుని మూల్యాంకనం (అసె స్ మెంట్) చేశారు.

పైప్ పలిగిపోవడంతో ఎగిసిపడుతున్న మిషన్ భగీరథ నీళ్లు

జల దిగ్బంధంలో బాలాజీనగర్

• పగిలిన మిషన్ భగీరథ పైప్‌లైన్

మహబూ బ్‌నగర్ మున్సిపాలిటీ, డిసెంబర్ 4 : మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలి బాలాజీనగర్ కూడలి అరగంటపాటు జలదిగ్బంధంగా మారింది. భారీగా నీళ్లు ఎగజిమ్ముతూ మహబూ బ్‌నగర్-భూ త్పూరు ప్రధాన రహదారిపై నిలిచిపో యాయి. మిషన్ భగీరథ పైపు పగలడంతో నీరంతా వృథా అయ్యింది. రహదారి పక్కనే పైపులు ఉండటంతో వాహన దారులు ఇబ్బం దులు పడ్డారు. అరగంట పాటు నీరు ఎగ జి మ్ముతుండటంతో రాక పోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్ప డ్డాయి. పగిలిన పైప్‌లైన్ మరమ్మతులు చేసేందుకు సంబం ధిత శాఖ అధికారులు నీటి సర ఫా నిలిపివేశారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

దేవరకద్ర, డిసెంబర్ 4 : సమాజంలో ప్రతిఒక్కరూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నాగన్న సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభు త్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు సైబర్ నేరాలపై అవగా హన కల్పించారు.

వస్పుల ఉన్నత పాఠశాలలో..

మిడ్జిల్, డిసెంబర్ 4 : మండలంలోని వస్పుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలపై ఎస్సై శివనా గ్శేర్ నాయ డు అవగా హన కల్పించారు. వ్యక్తిగత స మాచారం, ఓటీపీ చెప్పరాదన్నారు.

బహిరంగ ప్రకటన

తేది:04-12-2024

ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ అయిన శ్రీమతి బి.వుష్పబాయి భర్త కీ॥శే॥ జగదీష్ సింగ్, వయస్సు: 46 సం॥లు, వృత్తి : గృహిణి, నివాసం : ఇంటి నెం. 8-2-29/జ, టీచర్స్ కాలనీ, మహబూబ్ నగర్ పట్టణం & జిల్లా గారి ఇంటికి సంబంధించిన లింక్ డాక్యుమెంట్ నెం. 1181/2005 తమ ఇల్లు లిబేరు మరియు కలరింగ్ చేయుటకు తాత్కాలికముగా ఉండుటకు వేరే ఇంటిలోకి షిఫ్టు చేసేటప్పుడు తేది:22-11-2022 నాడు ఎక్కడో పడిపోయినది. ఎంత వెతికిన దొరకడం లేదు. ఎవరికైన దొరికినచో అట్టి డాక్యుమెంట్‌ను నా క్లయింట్‌కు లేదా నాకు ఇవ్వగలరని కోరుచున్నాను. మరియు మంచి పారితోషికమును కూడా ఇవ్వబడును.

S.SAJJAD AHMAD, B.Sc., LL.B,
Advocate / Notary, Translator,
Clock Tower, Mahabub-nagar. Cell:9440415676

టేబుళ్లు, కుర్చీల వితరణ

మూసా పేటు(అడ్డాకుల), డిసెంబర్ 4 : అడ్డాకుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బుధవారం ప్రగతి స్పిన్నిర్స్ పరిశ్రమ ఎండీ జితేం ధ్ర ఫుసా డ్‌బూబు 12 టేబుళ్లు, 20 కుర్చీలను వితరణ చేశారు. కార్యక్ర మంలో హెచ్ఎం జ్యోతి, పరిశ